

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,1 మే 2025

8 పేజీలు


## 2న జరిగే అమరావతి
# పునఃప్రారంభోత్సవానికి తరలిరావాలి

**- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పిలుపు**



**నూజివీడు,మేజర్‌న్యూస్:** మే 2న జరిగే రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్స వానికి ప్రజలు తరలిరావాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి పిలుపు నిచ్చారు. మే 2వ తేదీన రూ.49వేల కోట్ల పనులకు భారత ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేస్తారన్నారు. డీఆర్డీఓ, డీపీఐఐటి, ఎన్హెచ్ఏఐ, రైల్వేకు సంబంధించి రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ శ్రేణులతో పాటు జనసేన, బీజేపీ కార్యకర్తలు కదిలి రావాలనీ మంత్రి పార్థసారథి పిలుపు నిచ్చారు. ఆర్థిక కష్టాలున్నా 10 నెలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాల ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి అభివృద్ధి చేపట్టిందన్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేయాలనే కృత నిశ్చయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నార న్నారు. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపనద్వారా భారీగా ఉద్యోగాలు రానున్నా యన్నారు.నూజివీడు నియోజకవర్గం నుంచి సుమారు 5వేల మందికి పైగా ప్రజలు రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవ సభకు తరలి రానున్నారన్నారు.

## 2న ప్రధాని మోడీ అమరావతి పర్యటన జయప్రదం చేద్దాం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** మే 2న భారత ప్రధాన మంత్రి పాల్గొనే అమరావతి రాజధాని పునఃనిర్మాణ పనుల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తిచేయాలని సంబంధితశాఖల అధికారులను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో మే 2న ప్రదాని నరేంద్రమోది పాల్గొనే అమరావతి రాజధాని పునఃనిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్లే ప్రజలకు చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. రవాణా, త్రాగునీరు సదుపాయం, ట్రాఫిక్ సమస్యలు లేకుండా సభా వేదికకు చేరుకోవడం వంటి సన్నాహక ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమానికి జిల్లా నుండి 300 బస్సులో 13,250 మంది తరలి వెళ్లేందుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి వెళ్లే ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా మంచినీరు, వైద్య సదుపాయం, ఆహారం అందించడంతో పాటురాక పోకలకు ఎలాంటి సమస్య లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. సమయానికల్లా బస్సులను సిద్ధం చేయాలని ఉప రవాణా కమీషనర్‌ను ఆదేశించారు.ప్రతి బస్సుకు మెడికల్ సిబ్బందిని కేటాయించాలన్నారు. ప్రధాని పర్యటనకు

- తరువాయి 2లో..



## నా చావు కోసం
# ఎదురుచూస్తున్నరా?

- నేను చనిపోతే బై ఎలక్షన్‌లో ఎమ్మెల్యే అవుదాం అనుకుంటున్నారా?
- మరో పిఠాపురంగా మారుద్దాం అనుకుంటే నేనేమి గాజులు తొడుక్కోలేదు
- ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం కడకట్ల ప్రాంతం లోని 32వవార్డులో గల స్విమ్మింగ్ పూల్ పనులు పునఃప్రారం భించే కార్యక్రమాన్ని తాడేపల్లిగూడెం శాసనసభ్యులుబొలిశెట్టి శ్రీనివాస్ కూటమి నాయకులతో వెళ్లి ప్రారంభించారు.ఈ క్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.నాతో ఉన్న కొంతమంది నాయకులు నేను చనిపోవాలని కోరు కుంటున్నారు. నేను ఎన్డీఏ ఎమ్మెల్యే ని, నేను చనిపోతే బైఎలక్షన్స్ వస్తే కొంతమంది ఎమ్మెల్యే అయిపోవాలని ఎదురుచూస్తున్నారు. నాకు ఎవరు త్యాగాల వల్ల ఎమ్మెల్యే సీటు రాలేదు. నాకు పవన్ కళ్యాణ్ మాండేట్ ఇస్తే,తాడేపల్లిగూడెం ప్రజల వల్ల ఎమ్మెల్యే గా గెలిచాను. ఎవరి దయా దాక్షిణ్యాల వలన గెలవలేదనీ, అలా కాదని తాడేపల్లిగూడెంని మరో పిఠాపురం చేసేస్తాను అంటే నేనేమీ చేతికి గాజులు తొడుక్కోలేదు మూడు పార్టీలు కలిపి నాకు మ్యాండేట్ ఇచ్చారనీ పరోక్షంగా తెలుగుదేశం నాయకులకు తెలియజేశారు. నియోజకవర్గం ఏర్పడ్డాక ఎప్పుడూరానంతమెజారిటీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. నేను గెలిచాక తాడేపల్లిగూడెం నియోజకవర్గ

- తరువాయి 2లో..

## వినియోగంలోకి ప్రభుత్వ ఖాళీ స్థలాలు

**- ప్రజల సామాజిక అవసరాలకు తీసుకుంటాం : జిల్లా కలెక్టర్**





**కాళ్ళ,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ కాళ్ల మండలం లోని పెద అమిరం పంచాయతీ పరిధిలోని బుధ వారం పలు ఖాళీ స్థలాలను క్షేత్రస్థాయిలోపరిశీలించి వీఆర్వోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టాటా మార్గ్ (పెద అమిరం పుంత రోడ్డు) లోని మూడు లేఔట్లను, గుడివాడ రోడ్ లోని వెంకటాద్రి రాయల్ ఎస్టేట్ లేఅవుట్ లలో పంచాయతీకి కేటాయించిన 10శాతం స్థలాలను పరిశీలించారు.రానున్న వారం రోజుల్లో లే అవుట్ల యజమానులతో సమావేశమై ప్రభుత్వ స్థలాల అభివృద్ధికి సంబంధించి చర్చించను న్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన, ఆహ్లాదకర జీవితాన్ని గడపాలనే లక్ష్యంతో ఖాళీ స్థలాలను పరిశీలించి వినియోగంలోనికి తీసుకు రావాలని భావిస్తున్నట్లు

- తరువాయి 2లో..

## రోజుకో వేషం వేసే
# సనాతన ధర్మకర్త పవన్ ఎక్కడ ?

**- మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ**



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** హిందూ దేవాలయాల్లో జరుగుతున్న ఘోరాలు పట్టించుకోకుం డా రోజుకో వేషం వేస్తూ సనాతన ధర్మాన్ని కాపాడు తానని చెప్పే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్కడ ?అని మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రశ్నించారు.తాడేపల్లిగూడెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పత్రికా సమావేశం నిర్వహించారు. సింహాచలంలో నరసింహస్వామివారి నిజరూప దర్శనం జరిగే కార్యక్రమంలో బుధవారం ఏడుగురు దుర్మరణం చెందడం అత్యంత బాధాకరం అని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ ఆలయాల్లో జరుగుతున్న ఘోరాలు, బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తిస్తున్న తీరు అత్యంత దారుణం అని అన్నారు.ఆలయంలో ఇటీవలచేపట్టిన నిర్మాణా ల్లో నాణ్యత పూర్తిగా లోపించిందని,గతంలో ఉన్న కాంట్రాక్టుల్ని రద్దుచేసిటిడిపినాయకులకు సంబంధిం చిన వారికి కాంట్రాక్టులు విచ్చలవిడిగా ఇచ్చి దోపిడీకి పాల్పడవుతున్నారన్నారు.

- తరువాయి 2లో..

# నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ నాగరాణి




భీమవరం,మేజర్ న్యూస్ : జిల్లాలో మే 4న నీట్ యూజీ– 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి నీట్ పరీక్షలకు సంబంధించిన ఏర్పాట్లపై నీట్ యూజీ అధికారులు, సూపరింటెండెంట్లు, విద్యా శాఖా అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం రెండు సెంటర్లను తాడేపల్లిగూడెంలో ఏర్పాటుచేసి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో నిట్ లో ఒక పరీక్ష కేంద్రం, శశి ఇంజనీరింగ్ కళాశాలలో ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం 2100 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ఆఫ్ లైన్ విధానంలో జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటులు చేయాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు.దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను, సహాయకులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఏఎన్ఎం, 108 వాహనాన్ని అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద గుమికూడకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. తాడేపల్లిగూడెం పరిధిలో రెండు పరీక్ష కేంద్రాలునిట్ కళాశాలలో ఎస్ ఆర్ కె అకడమిక్ కాంప్లెక్స్, ఎంఎంఎం అకడమిక్ కాంప్లెక్స్.శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ కళాశాలలో నికోల టెస్లా బిల్డింగ్ బ్లాక్ నెంబర్.22, అలాన్ టూరింగ్ బిల్డింగ్ బ్లాక్ నెంబర్.23.గూగుల్ మీట్లో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, డిఇఓ ఇ. నారాయణ, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.శివన్నారాయణ రెడ్డి, పోలీసు డిపార్ట్మెంట్ నోడల్ అధికారులు ఎస్సైలు పి.నాగరాజు,జే వి ఎన్ ప్రసాద్, కే శ్రీనివాస్, ఆర్ బెన్నీ రాజు, సూపరింటెండెంట్స్ డాక్టర్ మాచవరపు రాముడు,డాక్టర్ జె కృష్ణమూర్తి, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ ఆర్ సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత తెలుగు అధ్యాపకులు కొమ్మన రాధాకృష్ణారావు మృతి



ఏలూరు,మేజర్ న్యూస్ : బహుముఖ ప్రజ్ఞాశాలి,సర్ సి.ఆర్.ఆర్. కళాశాల విశ్రాంత తెలుగు అధ్యాపకులు కొమ్మన రాధాకృష్ణారావు మంగళవారం పరమపదించారు. బుధవారం వట్లూరు శ్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఈ సందర్భంగా పలువురు నివాళులు అర్పిస్తూ కొమ్మన రాధాకృష్ణారావు కవిగా,రచయితగా, సమీక్షకులుగా, డిజైనర్ గా,వక్తగా పలు రూపాలలో సేవలు అందించారని, కళాశాలలో మూడున్నర దశాబ్దాలుగా తెలుగు అధ్యాపకులుగా పనిచేసి కళాశాల అభివృద్ధిలోను,ఎంతో మంది విద్యార్థులకు మార్గనిర్దేశం చేయటంలోను వారి పాత్ర గొప్పదన్నారు. నివాళులు అర్పించి వారిలో విజయవాడ శ్రీ శ్రీ ప్రింటర్స్ విశ్వేశ్వరరావు,ప్రముఖ ఆర్టిస్ట్ గిరిధర్,ప్రముఖ సాహితీవేత్త బండ్ల మాధవరావు,ఏలూరు ప్రముఖులు మోతే శ్రీనివాస నారాయణ రావు, గోపికృష్ణ రమణ,రత్న గర్భ ప్రసాద్, దిరిశాల వరప్రసాద్, విశ్రాంత కళాశాల అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్. వెంకటేశ్వరరావు, విశ్రాంత అధ్యాపకులు ఎస్.కోటేశ్వర రావు, వి.విద్యాప్రసాద్,డాక్టర్ కె. మోహనరావు,డాక్టర్ కె.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

# 2న వేగివాడ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 కెవి వేగివాడ సబ్ స్టేషన్‌లో మరమత్తులు ,పని నిమిత్తం మే 2వ తేదీ శుక్రవారం ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 2 :30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,ఆపరేషన్ కె.ఎం.అంబేద్కర్ బుధవారం తెలిపారు. కనుక వేగివాడ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు

# మహిళల భద్రతపై పోలీసులచే అవగాహన



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం, టోల్ ఫ్రీ నెంబర్ పై బిఎస్సి నర్సింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.బుధవారం ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు,శక్తి టీమ్ సభ్యులతో కలిసి ఏలూరులోని ఎన్ఆర్ఐ కాలేజీ విద్యార్థినిలతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ మహిళలు,బాలికల రక్షణ కొరకు మహిళా చట్టాల ద్వారా కల్పించబడుతున్న చట్టాలను గురించి విద్యార్థులకు 112 (అత్యవసర సేవలు),1930 (సైబర్ మోసాల నివేదికల కోసం),1098 (బాలల హెల్ప్‌లైన్),181 (మహిళల హెల్ప్‌లైన్),1073 (ట్రాఫిక్ సమాచారం కోసం),101 (ఫైర్ ఎమర్జెన్సీ) వంటి కీలకమైన టోల్-ఫ్రీ నెంబర్ లపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినిలలో అత్యవసర పరిస్థితులపై స్పందించే సామర్థ్యం పెంపొందించడమే లక్ష్యంగా ఉందని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు. మహిళలకు ఎలాంటి ప్రమాద స్థితిలోనైనా భయపడకుండా సహాయాన్ని ఎలా పొందాలో, పోలీస్ శాఖ అందిస్తున్న డయల్ 112 సేవల, జిల్లా ఎస్పీ వాట్స్ అప్ నెంబర్ 9550351100కు సమాచారం అందించాలని తెలిపారు.

# సూర్య నమస్కారాలు,కర్ర సాములో 35 రోజుల పాటు ఉచిత శిక్షణా






ఏలూరు,మేజర్ న్యూస్ : హనుమాన్ కర్ర సాము గ్రూపు సభ్యుల చేత వేసవి సెలవులను పురస్కరించుకొని సూర్య నమస్కారాలు,కర్ర సాములో 35 రోజుల పాటు ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఏలూరు డిఎస్డిఓ బి.శ్రీనివాస్ ప్రారంభించారు. శాంతినగర్ 9వ రోడ్డు చివరన హనుమాన్ కర్రసాము శిక్షణ శిబిరం కమిటీ వారు వేసవి సెలవులను పురస్కరించుకొని 35 రోజులపాటు పిల్లలకు ఉచితంగా కర్రసాములో విద్యను నేర్పిస్తున్నామని శిబిరం అధ్యక్షులు రెడ్డి చిన్న వెంకన్న తెలిపారు. బుధవారం శాంతినగర్ 9వ రోడ్డులో ఈ ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 35 రోజుల పాటు ఔత్సాహికంగా ఉన్న చిన్నారులకు, పిల్లలకు కర్రసాములో ఉచితంగా కర్రసాములో చిన్న వెంకన్న గురువు పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ కర్రసాము సభ్యులు ఓబిలి శెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, భోంస్లే ప్రశాంత్,బంగారు నాయుడు,మాధవ్, ఉమా, కర్రీ వర్ధన్, వీరబాబు, పవన్, సౌజన్య, మయూరి,కొండేటి రమేష్, వెంకట్,భారీ సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## 2న ప్రధాని మోడీ అమరావతి పర్యటన జయప్రదం చేద్దాం

మొదటిపేజి తరువాయి

ప్రజలను తీసుకువెళ్లి తిరిగి తీసుకొచ్చేవరకు మోనాటరింగ్ చేసుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రధాన మంత్రి పర్యటనలోభాగంగా జిల్లా ప్రజలను ఆయా బస్సుల్లో పంపేందుకువిధులను కేటాయించిన ప్రతిఒక్క అధికారి, సిబ్బంది,బాధ్యతాయుతంగాపనిచేసిజిల్లాకుమంచిపేరు తేవాలన్నారు.

## నా చావు కోసం దురుచూస్తున్నరా?

మొదటిపేజి తరువాయి

ప్రజల కోసం పనిచేస్తున్న, అంతేగాని నాస్వలాభం కోసం నేను ఏపనిచేయడంలేదని మరీ ముఖ్యంగా అధికారులను ఇబ్బంది పెట్టి, బెదిరిస్తే సహించేది లేదని అధికారులను కాపాడుకోవాల్సిన బాధ్యత నాకు ఉందని నేను కాపాడుకుంటాను అని అన్నారు. శాసనసభ్యుడిగా నేనుండగా పలువురు అధికారులతో రివ్యూ మీటింగ్‌లో పెట్టదాన్ని తప్పు పట్టారు. అభివృద్ధి వైపు నడిపించాలని అధికారులకు సూచిస్తున్నానని, తాడేపల్లిగూడెం అభివృద్ధి కోసం దాతల సహకారంఅర్థిస్తున్నానని అన్నారు. శాసనసభ్యుడి ప్రమేయం లేకుండానే మున్సిపల్ కమిషనర్ ను ఇంటికి పిలిపించుకొని సమీక్షలు చేయడం సబబేనా? అని పరోక్షంగా తెలుగుదేశం నాయకుడిని ఉద్దేశించి ప్రస్తావించారు.నేను స్థలాలు, పొలాలు పూడ్చ లేదు, నాకు ఓట్లు వేసిన ప్రజలకోసంనేను పని చేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని, వైసీపీ వాళ్లయినా ఎవరైనా మనుషులే కదా? వాళ్ళు వచ్చినా పని చేసి పెడతానని వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి చెందిన కార్యకర్తనైనా,తెలుగుదేశం పార్టీ కార్యకర్త నైనా నేను ఇబ్బంది పెట్టలేదు. శాసన సభ్యుడిగా నా గౌరవం నాకు ఇవ్వండి అని కూటమి నాయకులకు సూచించారు.అనంతరం స్విమ్మింగ్ పూల్ పునర్నిర్మాణానికి ముందుకొచ్చిన దాతల పేర్లు తెలియజేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈతకోట తాతాజీ, గొర్రెల శ్రీధర్, రామిశెట్టి సతీష్ అనిల్ పలువురు కోటమి నాయకులు పాల్గొన్నారు.

## వినియోగంలోకి ప్రభుత్వ ఖాళీ స్థలాలు

మొదటిపేజి తరువాయి

తెలిపారు.అడ్వెంచరల్ స్పోర్ట్స్, పార్క్స్, వాకింగ్ ట్రాక్స్, అమ్యూజ్మెంట్ పార్క్స్, ప్లే గ్రౌండ్స్,స్కేటింగ్ కోర్ట్స్, స్విమ్మింగ్ పూల్స్, తదితరాలను పిపిపి మోడ్‌లో అభివృద్ధికి ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంలో పంచాయతీ సెక్రెటరీ నాగేంద్ర, వీఆర్వో కుమార్, తదితరులు ఉన్నారు.

## రోజుకో వేషం వేసే సనాతన ధర్మకర్త పవన్ ఎక్కడ ?

మొదటిపేజి తరువాయి

పచ్చ మీడియా వీరికి రక్షణ కవచంలా పనిచేస్తుందని వీరి నమ్మకం.రోజుకోవేషం వేసే సనాతన ధర్మాన్ని కాపాడే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. అధికారులు, పోలీస్ యంత్రాంగం ఎవరూ ప్రమాదం జరిగిన ప్రాంతంలో లేరని చెబుతున్నారు. ఇంత నిర్లక్ష్యం ఈ పచ్చ మీడియాకు కనపడదు. ఇటీవల తిరుపతిలో కూడా టికెట్లు ముందు ఇస్తామని భక్తులను ఒకసారుల్లోపెట్టి తోపులాటకు కారణమ య్యారని అన్నారు.తిరుపతిలో ఏడుగురు చనిపోతే సనాతన ధర్మవాది అని చెప్పుకునే పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పి చేతులు దులుపుకొన్నారు. శ్రీకూర్మంలో నక్షత్ర తాబేళ్ల వనంలో,అవి చనిపోతే ఎంతో నిర్లక్ష్యంగా కనీసం పోస్టుమార్టం చేయకుండా వాటిని దహనం చేసేశారు. 100 గోవులు చనిపోతే ఎంత నిర్లక్ష్యంగా ఇప్పుడు ఏమైంది అని మాట్లాడడం ఎంత దారుణం, ఈ ప్రభుత్వానికి ఇవేమీ పట్టించుకోరా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ ప్రతిదాన్ని ఒక పంచ్ డైలాగ్ లాగా చెప్పడం తప్ప చేసేదేమీ లేదనీ, భక్తులు ఆలయాల దగ్గర చనిపుతుంటే ఈ సనాతన ధర్మవాది ఏ ఆలయంలో మెట్లు కడుగుతున్నాడు? ఎలా చనిపోయిన వారి ప్రాణాలను వెనక్కి తీసుకొస్తారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ ప్రభుత్వానికి ఎంతసేపు ఎని వేలకోట్లు అప్పుచేసి తీసుకురావాలో అని తప్ప ప్రజలకు ఎలా న్యాయం చేయాలో ఆలోచన లేదు. ఆ కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి ఆలయ లడ్డుపై కూడా నిరాధరణమైన అభాండాలు వేశారు. సింహాచలంలో జరిగిన దుర్ఘటనకు పూర్తిగా కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యం. మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కొట్టు సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ముప్పిడి సంపత్, ధర్మరాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి 'కొట్టు' అవినీతి వల్లే సింహాచలం దుర్ఘటన

– వైసీపీ నాయకులపై విరుచుకుపడిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : దేవాదాయ శాఖ మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ అవినీతివల్లే సింహాచలం దుర్ఘటన జరిగిందని శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వవిప్ శ్రీనివాస్ విమర్శించారు. తాడేపల్లిగూడెంలో బుధవారం జనసేన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా పనిచేసిన కొట్టు సత్యనారాయణ అవినీతికి పాల్పడటం వల్ల సింహాచలంలో గోడ నిర్మాణం నాసిరకంగా జరిగిందని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. వైసిపి నాయకులు సనాతన ధర్మం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించి నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వంలో హిందూ ధర్మానికి ఎంతో అపచారం జరిగిందని, తిరుపతి తో సహా అనేక హిందూ దేవాలయాల్లో ఎన్నో అపచారాలు జరిగాయని అన్నారు. ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి ప్రసాదాన్ని కలుషితం చేశారని విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై ఏదో విధంగా బురద జల్లాలనే ప్రయత్నం మానుకోవాలన్నారు. ప్రజలు ఛీకొట్టినా వైసిపి నాయకుల్లో మార్పు రావడం లేదన్నారు. గత 5 సంవత్సరాలుగా పంచాయతీలను ఎలాంటి అభివృద్ధి లేకుండా భ్రష్టు పట్టించారని విమర్శించారు. పవన్ మంత్రి పదవి చేపట్టిన నాటి నుంచి పంచాయతీలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.కొట్టు సత్యనారాయణ ఇప్పటికైనా శవ రాజకీయాలు మానుకొని నిజాయితీగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బండారు



నరసాపురం,మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీ కపిల మల్లీశ్వర స్వామి వారి దేవస్థానం లో బుధవారం శ్రీకాశీ అన్నపూర్ణదేవి- శ్రీ విశ్వేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు చేశారు.బెజవాడ సుగుణవతి జ్ఞాపకార్థం వారి కుమారుడు బెజవాడ రమేష్, కుటుంబ సభ్యులు సహకారంతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు మంచిలి దుర్గాప్రసాద్,గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండారు పటేల్ రాజా నాయుడు,కొండేటి శ్రీనివాస్,సింగంశెట్టి తాతాజీ,నడిపూడి కృష్ణ, కూరెళ్ళ అర్జునరావు, చాగంటి నరేంద్ర,బెజవాడ బాబీ, తోట జగదీష్, పులపర్తి దత్తు, పులపర్తి శ్రీధర్,అనుపోజు బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన విప్ నాయకర్



నర్సాపురం,మేజర్ న్యూస్: స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి లబ్ధిదారులు మల్లవరం లంక గ్రామం గంగపట్నం శ్రావణి రూ.25,760 చెక్కును ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వం ద్వారా అందుతున్న సహాయాన్ని త్వరితంగా అందజేయడమే తన కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి వెంకటేశ్వరరావు,ఆకన చంద్రశేఖర్ ,బందెల రవీంద్ర,గంట కృష్ణ, మైల వసంతరావు ,గుబ్బల మారాజు,వట్టిపోలు సతీష్, కుసుమ కిరణ్ ,ఇంటి మురళి నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెండవ స్థానం సాధించిన విద్యార్థిని కొల్లి శాన్వి



కైకలూరు,మేజర్ న్యూస్, చిన్న వయసు నుండి విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో చదువులో పోటీ తత్వంతో ముందుకు వెళ్లి పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు చేరుకునేలా మంచి ఫలితాలను సాధిస్తున్నారు. కలిదిండి మండలం చినతాడినాడ గ్రామానికి చెందిన కొల్లి శాన్వి( తండ్రి) కొల్లి నరేష్ ప్రతిరోజూ చినతాడినాడగ్రామం నుండి పశ్చిమ గోదావరి జిల్లాఆకివీడుప్రభుత్వహైస్కూల్‌లో చదువుతుంది. మొన్న వచ్చిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 590-600 మార్కులు సాధించి జిల్లా రెండోవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా చినతాడినాడ గ్రామ సర్పంచ్ గండికోట ఏసుబాబు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం లో వద్ద అభినందన సభఏర్పాటుచేసివిద్యార్థిని సత్కరించి నారు. సర్పంచ్ ఏసు బాబు మాట్లాడుతూ ప్రైవేటు స్కూలు కంటే ప్రభుత్వ పాఠశాలలో క్రమశిక్షణ పట్టుదలతో చదివి జిల్లా స్థాయిలో అత్యధిక మంచి మార్కులు సాధించడం అభినందనీయం అనీ , రాబోవు రోజుల్లో ఉన్నత చదువులు చదివి గ్రామానికీ, తల్లిదండ్రులుకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ సభ్యులు కొల్లాటిశ్రీను,సంగాని ముసలయ్య, సచివాల యం సిబ్బంది,గ్రామప్రజలుపాల్గొని అభినందించారు.

# ప్రతి ఒక్కరు ఏడాదికి కనీసం ఒక కేజీ రొయ్యలు తినాలి

– వీరవాసరంలో రొయ్యల అమ్మకాల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



వీరవాసరం/భీమవరం,మేజర్‌న్యూస్ : రొయ్యలలో పోషక విలువలు అధికంగా ఉండటంతో అవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ప్రతి ఒక్కరు ఏడాదికి కనీసం ఒక్క కేజీ రొయ్యలు తినాలని రాష్ట్ర పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) సూచించారు. బుధవారం వీరవాసరంలో జిల్లా రొయ్య రైతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రొయ్యల అమ్మకాల కేంద్రాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రంగ అభివృద్ధికి కృషి చేస్తోంది. ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా శుద్ధి చేసిన రొయ్యలు అన్ని రకాల కౌంట్‌లలో వినియోగదారులకు అందుబాటులోకి రావడం అభినందనీయ విషయం. ఇది రైతులకు ఆర్థికంగా కూడా బలాన్నిస్తుంది అని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, గొట్టుముక్కల సుబ్బరాజు, మళ్ల రాంబాబు, వీరవల్లి చంద్రశేఖర్, యరకరాజు చినబాబు, తోట విజయ్ కుమార్, గుళ్ళపల్లి విజయలక్ష్మి, యరకరాజు గోపాలకృష్ణ, యరకరాజు హరిబాబు, కడలి ప్రసాద్, జవ్వాది బాలాజీ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.రాష్ట్రంలో ఆక్వా పరిశ్రమకు భవిష్యత్తులో మరింత ప్రోత్సాహం లభించేందుకు ప్రభుత్వ సహకారం మరింతగా పెరగాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

## కాలుజారి కాలువలో పడి వ్యక్తి మృతి



జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామానికి చెందిన దల్లి రామాంజ నేయులు (45) మం గళవారం మధ్యాహ్నం లక్కవరం పరిధిలో ఉన్న ఎర్ర కాలువలో చేపలు పట్టడానికి వెళ్లి కాలుజారి కాలువలో పడిపోవడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మృతుడికి ఇద్దరు ఆడపిల్లలు, భార్య ఉన్నారు.

## మేడేని పంచాయతీ కార్మికులు ఘనంగా నిర్వహించాలి




పెదపాడు,మేజర్‌న్యూస్ :మేడేను పంచాయతీ కార్మికులు ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ డాంగే జిల్లా నాయకులు పి కిషోర్ పిలుపునిచ్చారు. 139వ మేడే వార్షికోత్సవాల్లో భాగంగా పెదపాడు మండలంలో అప్పన వీడు, ఏపూరు పంచాయతీ కార్మికులు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్ శ్రీనివాస్ డాంగే,పి కిషోర్ మా ట్లాడుతూ సమాజంలో శ్రామికులకు 8 గంటల పని హక్కు కోసం 1886లో అమెరికా దేశంలోని చికాగో నగరంలో కార్మికుల విరోచితమైన పోరాటమే మేడే అని అన్నారు. తర్వాత ఆయా దేశాల్లో కార్మికుల పోరాటాలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయని తెలి పారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయానికి భూమి పూజ



బుట్టాయగూడెం,మేజర్ న్యూస్ : బుట్టాయగూడెం మండలం కుమ్మరగట్టు వినాయకుడి గుడి దగ్గర శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవాలయం భూమి పూజా కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్,రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. వీరివెంట ఆలపాటి దుర్గారావు, కొండేపాటి రామకృష్ణ, రమణ,తదితరులు పాల్గొన్నారు.

# వెబ్ సైట్‌లో గురుకుల ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడినతరగతుల సంక్షేమగురుకుల పాఠశాలలో2025-26 విద్యా సంవత్సరంకు జూనియర్ ఇంటర్మీడియేట్ ప్రవేశానికి మేనెల 4వ తేదీ ఉదయం 10 గం నుండి 12:30 గం వరకు పరీక్ష నిర్వహించనున్నారని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఆర్.నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. హాల్ టికెట్స్ వెబ్ సైటులో https://mjpapbcwreis.apcfss.in అందుబాటులో ఉన్నాయని,

దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు వెబ్ సైట్ నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకుని మే నెల 4వ తేదీ ఉదయం 9 గంటలకు పరీక్షకు హాజరు కావాలని తెలిపారు.

# గర్భం దాల్చిన ఆవు మృతిపై కౌన్సిల్లో రగడ




– నిర్బంధంలో ఉన్న గోవు మరణంపై కమిషనర్ జవాబు చెప్పాలి
– అధికారుల తీరు బాగోలేదు
: వైస్ చైర్ పర్సన్ అలా జరగటం అరిష్టం : కొత్తపల్లి

**నర్సాపురం,మేజర్‌న్యూస్:** రోడ్ల పైన సంచరిస్తున్న ఆవులను గత పది రోజులుగా మున్సిపల్ అధికారులు నిర్బంధించారు.వేసవికాలం కావడంతో ఎండ తీవ్రతకు తట్టుకోలేక గర్భందాల్చినఆవు మరణించింది. గుట్టు చప్పుడు కాకుండా డంపింగ్ యార్డ్‌లో ఆవును పూడ్చిపెట్టారు. ఇది తెలుసుకున్న కౌన్సిలర్లు బుధవారం జరిగిన సమావేశంలో అధికారులను నిలదీశారు. రోడ్డుపైన సంచరించి ఆవులను గోశాలకు తరలించాలి కానీ, ఎండలో నిర్భంధించి పది రోజులు పాటు ఉంచటం దుర్మార్గమని, ఎండ తీవ్రతకు తట్టుకోలేని ఆవుమరణించడానికి కారకులైన వారిని శిక్షించాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. సాధారణ సమావేశం ఎజెండా చదవక ముందే సఖినేటిపల్లి సురేష్, కేసరి గంగరాజు ఈ విషయంపై కమిషనర్ సమాధానం చెప్పాలని పట్టు పట్టారు. వీరికి తోడు మరి కొంతమంది కౌన్సిలర్లు ఆవులను నిర్బంధించి చంపేయడం ఎక్కడైనా చూసామా, అధికారుల నిర్లక్ష్యానికి సమాధానం ఎవరు చెప్తారని ప్రశ్నించారు. ఆవులు బహిరంగ ప్రదేశాల్లో సంచరించకూడదు. సంబంధిత యజమానులకు నోటీసులు ఇచ్చి గోశాలకు తరలించాలని, నిర్బంధించి చంపేయడం అరిష్టమని వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని అన్నారు. ప్రజా ప్రతినిధులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా కమీషనర్ దాటవేయటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని చైర్ పర్సన్ బర్రె వెంకట రమణ అన్నారు. సమాధానం చెప్పవలసిన కమిషనర్ దాటవేస్తూ కిందిస్థాయి ఉద్యోగులను సమాధానం చెప్పమనడం సమంజసం కాదని చైర్పర్సన్ అన్నారు. ఒక దశలో వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని, కమిషనర్ కు ఇదే విషయమై వాగ్వివాదం జరిగింది. మున్సిపల్ కార్యాలయంలో మద్యం సేవించి విధి నిర్వహణలో కొంతమంది ఉద్యోగులు పాల్గొంటున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని నాని కోరారు. పట్టణంలోని వైజయంతి థియేటర్ సమీపంలో పంది మాంసం విక్రయిస్తున్నారని, ఆ దుకాణాన్ని ఆపేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదని కమిషనర్ను కౌన్సిలర్లు ప్రశ్నించారు. గతంలో పందులను నిర్బంధించి ఎందుకు వదిలేసారు సమాధానం చెప్పాలన్నారు. పలు విషయాలపై వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, వై కే ఎస్, కోటిపల్లి సురేష్, కన్నా, పతివాడ పద్మ తదితరులు మాట్లాడారు.

## సెల్‌ఫోన్‌లు,టివిలు చూస్తూ సమయాన్నీ వృధా చేసుకోవద్దు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు మూడవ రోజు సందర్భముగా బుధవారం ఉమ్మడి ప.గో.జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎమ్.శేఖర్ బాబు సమ్మర్ క్యాంప్ కార్యక్రమం పర్యవేక్షించారు. అనంతరం సమ్మర్ క్యాంప్‌లో పాల్గొనుచున్న విద్యార్థులందరికి కార్యక్రమమును గురించి ఉద్దేశించి మీ సమయాన్నీ సెల్‌ఫోన్‌లు చూస్తు, టివిలు, చూసుకుంటు సమయాన్నీ వృధా చేసుకోవద్దు అని సూచనలు ఇస్తు ఈ సమ్మర్‌క్యాంప్ నందుతరచు గ్రంథాలయానికి వచ్చి కథలు, కథనాలు,డ్రాయింగ్,జనరల్ నాలెడ్జ్‌ను పెంచుకోని మంచి విజ్ఞాన వంతులుగా, భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని ఈ సమ్మర్‌క్యాంప్ బహుమతులు గెలుచుకోవాలనికోరారు. అనంతరం గ్రాడ్యుయేట్ సీనియర్ విద్యార్థులు కుమారి శేషరత్నం విద్యార్థులకు నీతికథలు భోదించారు. అనంతరం రిసోర్స్ పర్సన్ పి.శంకర్ డ్రాయింగ్ తరగతులను కోనసాగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ నారాయణరావు, ఎమ్.డి.అస్లాంపాషా,విద్యార్థుల పెరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు

## పద్దాల వెంకమ్మ తల్లికి ఇత్తడి గరగ బహుకరణ



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోనికొప్పర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ పద్దాలవెంకమ్మతల్లి ఆలయానికి గురుజు బాబ్జి పెద్ద కుమార్తె వేణు పెద్ద అల్లుడుఅద్దాల వీరబాబు,చిన్న కుమార్తె విశాలి చిన్నల్లుడు భోగి రెడ్డి శక్తి శ్వరరావు శ్రీ పద్దాల వెంకమ్మ తల్లిని దర్శించుకుని ఇత్తడి గరగతల్లికి సమర్పించి మొక్కు తీర్చుకున్నారు.

మే16,17,18తేదీల్లో అమ్మవారి ఉత్సవాలు నిర్వహించనున్నారు.

## 22న భీమవరంలో బహుజన సంకల్ప యాత్ర



**ఇరగవరం మేజర్ న్యూస్ :** బహుజన సంకల్ప యాత్రను జయపరదం చేయాలని బి.యస్.పి రాష్ట్రధ్యక్షులు గుమ్మపు చిత్రసేను కోరారు. మే 22న భీమవరంలో జరగబోవు బహుజన సంకల్ప యాత్రకు రాష్ట్ర, జిల్లా బియస్ పి నాయకులు హాజరుతున్నారని చెప్పారు. ఈ సమావేశానికి అందరు నాయకులు తప్పక హాజరుకావాలని కోరారు.బి యస్ పిలో చేరటానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. యస్ సి,యస్‌టీ, బీసీ, మైనారిటీలకు అగ్రవర్ణ నిరుపేదలకు బి యస్ పి హయంలో తప్పమరే పార్టీలో న్యాయం జరగదని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి యస్ పి రాష్ట్రధ్యక్షులు బిందెల గౌతమ్, బి యస్ పి నాయకులు కొంబత్తుల ఏలీయారాజు, ఏలూరి అశోక్ కుమార్(సామ్రాట్), మురాల రత్నరాజు జిల్లా ఉపాధ్యక్షులు షర్మిల,ప్రధానకార్యదర్శి కరుణాకర్, ట్రెజరర్ రేచర్ల, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులను ఆదుకోండి

– సీపీఐ జాతీయ సభ్యురాలు అక్కినేని వనజ




**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులను ఆదుకోవాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు.మల్లారం గ్రామంలో బుధవారం సీపీఐ 17వ మండల మహాసభలో పాల్గొని మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి అనర్హులుగా పేర్కొన్న 4,500 కుటుంబాల విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి న్యాయం చేయాలన్నారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఆదివాసీలను ఆదుకోవాలన్నారు. పెద్దవాగు ప్రాజెక్టు మరమత్తులు చేపట్టడం వలన సుమారు 15 వేల ఎకరాల భూమికి నీరు అందుతుందని వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. జీవో నెంబర్ 3 ను అమలు చేసి గిరిజనులకు న్యాయం చేయాలన్నారు. మత విద్వేషాలతో రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్న బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన అనేక హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మన్నవ యామిని,బాడిస రాము తదితరులు పాల్గొన్నారు.

## ముసునూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా లక్ష్మీ కుమారి



**నూజివీడు, మేజర్ న్యూస్ :** ముసునూరు ప్రభుత్వ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా కాకర్ల లక్ష్మి కుమారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన ప్రవీణ నిమ్మకూరు రెసిడెన్షియల్ కాలేజీకి బదిలీపై వెళ్లారు. లక్ష్మీకుమారి చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గురుకుల పాఠశాల నుండి డిప్యూటేషన్ పై ముసునూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా పదవీ భాధ్యతలు స్వీకరించారు.

## 2న మోడీ అమరావతి పర్యటన విజయవంతం చేద్దాం



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** స్థానికజనసేన పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో మే 2న ప్రధాన మంత్రి పర్యటన విజయవంతం చేయాలని ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, నాయకర్ లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి విచ్చేస్తున్న భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనలో నర్సాపురం నియోజకవర్గ నుండి కూటమి పార్టీలోకి చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నర్సాపురం నియోజకవర్గ పట్టణ, మండల, గ్రామాల, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ సోషల్ అవార్డుల ప్రదానం



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** విశాఖపట్నంలో పబ్లిక్ లైబ్రరీ హాల్ నందు ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ వరల్డ్ వైడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ సోషల్ అవార్డుల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చవాకుల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమాజానికి చేస్తున్న సేవలను గుర్తించి 'ఇంటర్నేషనల్ బెస్ట్ సోషల్ యాక్టివిస్ట్ అవార్డ్ ,ఆంధ్రప్రదేశ్ ఐకాన్ అవార్డులను ప్రదానం చేసినట్లు నరేష్ తెలిపారు.

## 2 నుండి గ్రామ వికాసంపై గ్రశిక్షణా తరగతులు




**యలమంచిలి, మేజర్‌న్యూస్:** గ్రామ వికాసం ప్రోగ్రాంపై ఈ నెల 2వ తేదీ నుంచి 10వ తేదీ వరకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు సి.సి.డి.పి.ఒఇందిర గురువారం విలేకరులకు తెలిపారు. ఈ తరగతులకు ఐదుగురు కమిటీ సభ్యులు ఉంటారని,వీరి ఆధ్వర్యంలో అన్ని గ్రామ సచివాలయాల వద్ద కిషోర బాలికలు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే ఐదుగురు సభ్యులలో మహిళాపోలీస్, అంగన్ వాడి టీచర్, ఎ.ఎన్.ఎం,ఆశ,వి.ఒ,ద్వాక్రా మహిళలు సభ్యులుగా ఉంటారని చెప్పారు. వీరందరికీ ప్రత్యేక శిక్షణా ఇస్తున్నట్లు ఆమె తెలిపారు.

# రాజేశ్వరి ఆయిల్,ఫ్లోర్ మిల్లు ప్రారంభించిన ముదునూరి



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని సీతారాంపురంలో మాజీ సర్పంచ్ చినమిల్లి నాగేశ్వరరావు దంపతులు ఏర్పాటుచేసిన రాజేశ్వరి ఆయిల్, ఫ్లోర్ మిల్లును వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధికి నమ్మకమే పెట్టుబడిగా ఉండాలని,నాణ్యత ప్రమాణాలు పాటిస్తే ఉన్నత స్థితికి చేరుకోవచ్చునని అన్నారు. సీతారాంపురంలో ఇటువంటి మిల్లు ఏర్పాటు చేయడంవల్ల సరసమైన ధరలకు అందిస్తే ఇక్కడి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ప్రసాదరాజు అన్నారు. ఈ సందర్భంగా మిల్లును ప్రారంభించిన అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. చిన మిల్లి చంద్రశేఖర్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కేంద్ర కమిటీ సభ్యులు పిడి రాజు, పెనమెత్స సుబ్బరాజు, మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంర్ర వీరన్న, లేసు వ్యాపారవేత్తలు కలవకోలను నాగ తులసిరావు, మాదాసు గోపాలకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు కొల్లాబత్తుల రవికుమార్, తిరుమని రామకృష్ణం రాజు, సర్పంచ్ దొండపాటి వెంకట్, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, జడ్పిటిసి బాపూజీ, దొంగ మురళీకృష్ణ, రేవు రాంబాబు, యర్రంశెట్టి బాబులు, దొంగ మోహన్ రావు, జేవియర్, కొట్టు రామాంజనేయులు, పోలిశెట్టి మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం అంచున కాలం చెల్లిన భవనాలు







**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన కొన్ని భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి, 100 సంవత్సరాలు దాటిన భవనాలు అనేవి ఉన్నాయి, వీటిలో వ్యాపారాలు సాగిస్తున్నారు, ప్రతి తుఫాను గాలివానలకు బిక్కుబిక్కుమంటూ ఎప్పుడు కూలిపోతాయో తెలియని దుస్థితి, దేవాదాయ ధర్మ దాయ శాఖకు చెందిన అన్నదాన సమాజం పెద్దగోపురానికి చేరువగా ఉన్న ఈ భవనాలు బీటలు తీసి మొక్కలు మొలిచి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి.

అయినప్పటికీ వీటిలో వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నారు, ప్రమాదం జరిగాక చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు, ఉన్నతాధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని అప్పటి దాతలు వంశీకులు కోరుతున్నారు, సింహాచలంలో బుధవారం కొత్తగా కట్టిన గోడ కూలిపోవడం,కొందరు మృతి చెందడం తెలిసిందే.

## నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.1లక్ష విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** శ్రీ ఒకుళ మాతా నిత్యాన్నదాన ట్రస్టుకు బుధవారం ఉదయం పెరుగు గూడెం గ్రామానికి చెందిన రాయిపాటి సీతామహాలక్ష్మి కుటుంబ సభ్యులు రూ1,01,116లు విరాళాన్ని రాయిపాటి సోమేశ్వరరావు న ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి విరాళాన్ని అందజేశారు.దాతకు ఆలయ సూపరింటెండెంట్ కె.వి దుర్గాప్రసాద్ స్వామి వారి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి బాండు పత్రాలను ప్రసాదాలను అందజేసి అభినందనలు తెలిపారు.

# కేంద్రం నిర్ణయం చారిత్రాత్మకం

**– అఖిల భారత గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.దాసరి శ్యామ్**



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** దశాబ్దాలుగా బలహీనవర్గాలు కోరుకుంటున్న కులగణనకు నేడు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలియజేస్తూ సమగ్ర జనాభా సర్వేలో కులగణన చేరుస్తూ నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. దేశంలో ఎవరి వాటా ఎంత అనేది తేల్చాలని గత దశాబ్ద కాలంగా అనేక సమావేశాలను ఏర్పాటు చేసి అనేక సందర్భాల్లో కుల గణన కోసం ఉద్యమించిన సందర్భంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని, నరేంద్ర మోడీకి కేంద్ర ప్రభుత్వానికి అదేవిధంగా ఎన్‌డిఏ కూటమిలో కీలక నేతగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని అన్నారు.

# ఘనంగా శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న వైసిపి కన్వీనర్ తెల్లం రాజ్యలక్ష్మి**

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** మండలంలోని రాచన్నగూడెంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా బుధవారం నిర్వహించారు. ముత్యాలమ్మ అమ్మవారికి సుప్రభాత సేవ,కుంకుమ పూజలు వేద పండితులకు ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన వందలాదిమంది ఆడపడుచులు ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు.అనంతరం ఆలయంవద్దఅన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట అనంతరం అమ్మవారిని వైఎస్ఆర్సిపి కన్వీనర్ తెల్లం రాజ్యలక్ష్మి,సర్పంచ్ సున్నం వరలక్ష్మి,వైసిపి నాయకులు వీరంకి వెంకటేశ్వరరావుతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.పిఅంకంపాలెం ఎంపీటీసీనాలి శ్రీనివాసరావు,పేరు బోయిన దాము అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులుఈమహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.



## జగన్నాథుని కళ్యాణ మహోత్సవాల పనులకు రాటతో శ్రీకారం



**ముదినేపల్లి మేజర్ న్యూస్ :** ముదినేపల్లి మండలం వడాలిలో వేంచేసి ఉన్న శ్రీ సుభద్ర బలరామ సహిత శ్రీ జగన్నాథస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లకు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వీరమల్లు నరసింహరావు , ఆలయ సిబ్బందితో కలిసి రాటపాటి శ్రీకారం చుట్టారు. కళ్యాణ మహోత్సవాలు మే నెల 10 నుండి 15 వరకు జరుగుతున్నాయి. ఆలయ ఇవో సింగనపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కళ్యాణ మహోత్సవాలకు తరలివచ్చే భక్తులకు తాగు నీరు , వైద్య సదుపాయాలతో పాటు ఆలయ పారిశుధ్యం పై చర్చించారు.శాంతిభద్రతల పర్యవేక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆలయ అర్చక స్వాములు అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు,వెంకట పణి కుమార్ ఆచార్యులు , గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ట్రస్ట్ బోర్డు చైర్మన్‌ను పరామర్శించిన జస్టిస్ భవాని ప్రసాద్



**నరసాపురం,మేజర్ న్యూస్:** ఆది కేశవ ఎంబరమన్నారు స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, సీనియర్ న్యాయవాది పుప్పాల వెంకట కృష్ణారావును హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ భవాని ప్రసాద్ పరామర్శించారు. ఇటీవల కృష్ణారావు తల్లి చంద్రావతి అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న భవాని ప్రసాద్ బుధవారం పట్టణంలోని కోవెల వీధిలో నివాసం ఉంటున్న కృష్ణారావు ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## ఇంటి నిర్మాణానికి మంత్రి 'నిమ్మల'చే 25 బస్తాలు సిమెంట్ వితరణ



**యలమంచిలి,మేజర్ న్యూస్:** ధర్మారావు ఫౌండేషన్ ఆద్వర్యంలో మండలంలోని మేడపాడు గ్రామానికి చెందిన పెనుమర్తి వెంకటేశ్వరరావు ఇంటి నిర్మాణానికి బుధవారం 25 సిమెంట్ బస్తాలు అందజేసారు. ఇటీవల రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు యలమంచిలి మండల పర్యటనలో భాగంగా ఆ గ్రామానికి వెళ్ళినప్పుడు వెంకటేశ్వరరావు దంపతులు ఆర్థిక ఇబ్బందుల వలన తమ గృహనిర్మాణం అసంపూర్తిగా ఆగిపోతుందేమోనని మంత్రి వద్ద వాపోయారు. దీంతో ఆయన స్పందించి ఫౌండేషన్ సభ్యులతో సిమెంట్ బస్తాలు అందజేసారు. మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుకి దంపతులు అభినందనలు తెలిపారు.

# పిఎంఇజిపి యూనిట్లు త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలి





**– 14 పరిశ్రమలకు రూ.1. 25 కోట్ల ప్రోత్సాహకాలు**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రధాన మంత్రి ఉపాధికల్పనా కార్యక్రమం కింద మంజూరైన యూనిట్లు స్థాపనపై దృష్టిపెట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా పారిశ్రామిక, ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో నిరుద్యోగ యవతకు పిఎంఇజిపి కింద మంజూరైన ఉపాధియూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలన్నారు.ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లు ప్రోత్సహించే దిశగా జిల్లాలో కనీసం 30 స్వయం సహాయక గ్రూపులతో యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరులో కార్పెట్ క్లస్టర్ ఏర్పాటులో భాగంగా ఇప్పటికే భూమికి సంబంధించిన అంశాలు పూర్తయినందున తదుపరి విద్యుత్, ఎన్ఓసి విషయాలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఐటిడిఏ పరిదిలో డాల్ మిల్, జీడిగింజల పరిశ్రమ, చింతపండు, తదితర యూనిట్ల స్థాపనకు చొరవచూపాలని ఐటిడిఏ, సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలవరం నియోజకవర్గ పరిధిలో ఉధ్యానవన, వ్యవసాయ రంగాల విస్తరణపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. పిఎం విశ్వకర్మపధకం కు సంబంధించి ప్రగతి తీరుపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో సింగిల్ విండో కింద ధరఖాస్తు చేసుకున్న 33 మంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తల్లో 23 మంది పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేస్తూ సమావేశం ఆమోదం తెలిపింది. పరిశ్రమల అభివృద్ధి పాలసీని అనుసరించి 14 పరిశ్రమలకు 1.25 కోట్ల రూపాయలను ప్రోత్సాహకాలుగా మంజూరుకు సమావేశం ఆమోదం తెలిపింది.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ శ్రీనివాసరావు, డిఆర్డిఏ పీడీ ఆర్.విజయరాజు,ఎల్డిఎమ్ నీలాద్రి,కార్మికశాఖ ఉప కమీషనర్ పి.శ్రీనివాస్, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో 'ఏలూరు'ను అగ్రభాగాన నిలపడమే ఏకైక లక్ష్యం

**– ఎమ్మెల్యే బడేటి చంటి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలపడమే తన ఏకైక లక్ష్యమని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ప్రజాసమస్యలను వినతుల రూపంలో స్వీకరించడం,ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం,పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టడం గత 10 నెలల కాలంలో కొనసాగుతోంది. ఇదేక్రమంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ప్రజల నుండి ఎమ్మెల్యే వినతులు స్వీకరించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు.ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ గత వైసిపి పాలకుల కారణంగా అసెంబ్లీ నియోజవర్గంలో తిష్టవేసిన ప్రజా సమస్యలన్నింటికీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారమార్గాలు చూపతున్నామన్నారు. దీంతో ప్రజల్లో ఒక భరోసా ఏర్పడిందన్నారు.

## బెట్టింగ్‌ల వలన కలిగే అనర్థాలపై యువకులకు అవగాహన



**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు.రవిచంద్ర పర్యవేక్షణలో చింతలపూడి పట్టణంలోని పలు ప్రాంతాల్లో మిత్రమా–బెట్టింగ్‌లు అంటే అప్పులు, అబద్ధాలు, అరెస్టులు అనే శీర్షికతో అవగాహన కార్యక్రమాలు ఇన్స్పెక్టర్ నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రాజశేఖర్, ఎస్ఐ కుటుంబ రావు,వారి పోలీస్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ బెట్టింగ్ వ్యసనం ఎలా వ్యక్తిగత, కుటుంబ, సమాజ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోందో అనే విషయాలపై వివరంగా ప్రజలకు అవగాహన కల్పించారు. బెట్టింగ్ చేస్తే ఓడేది మన జీవితమే అనే సందేశంతో యువతలో చైతన్యం కల్పించే ప్రయత్నం చేశారు. బెట్టింగ్ కు బానిసలవుతున్న వారిని గుర్తించి వారికి మానసిక మద్దతు, సలహాలు అందించేందుకు పోలీస్ శాఖ సన్నద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలు గోప్యంగా సమాచారం అందించాలంటే డయల్ 112 కు లేదా జిల్లా ఎస్పీ వాట్సాప్ నెంబర్ 9550351100 ను ఉపయోగించవచ్చని సూచించారు.

# మున్సిపల్ స్వీపర్ ముంతాజ్ బేగం సేవలు ప్రశంసనీయం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** సయ్యద్ ముంతాజ్ బేగం ఉద్యోగ విరమణ సందర్భంగా పుష్ప మాలలు వేసి,శాలువాలు కప్పి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు కొనియాడారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మేయర్ ఛాంబర్లో బుధవారం సయ్యద్ ముంతాజ్ బేగంకు అందవలసిన బెనిఫిట్స్ మొత్తాన్ని చెక్కు ద్వారా కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు,అదనపు కమిషనర్ జి.చంద్రయ్య అందజేశారు.ఈ సందర్భంగా కో–ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు మాట్లాడుతూ ముంతాజ్ బేగం తన ఉద్యోగ ధర్మాన్ని కాపాడుతూ ఒక్కరితో కూడా మాట పడకుండ 30 సంవత్సరాలు పైగా నగరపాలక సంస్థకు చెందిన వివిధ స్కూల్స్‌లో అదేవిధంగా మూడు సంవత్సరాలుగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని మెయిన్ ఆఫీసులో స్వీపర్‌గా పనిచేస్తూ ఈరోజు ఉద్యోగ విరమణ చేశారన్నారు. ఆమె జీవితమంతా ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని పెదబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువాకప్పి సన్మానించి మున్సిపల్ కార్పొరేషన్ నుండి అందవలసిన బెనిఫిట్స్ చెక్కుద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జి.చంద్రయ్య,మున్సిపల్ ఇంజనీర్ ఈ.సురేంద్ర బాబు,డి,ఈ రజాక్,ఏఈలు సాయి,అరుణ దేవ్,ఆమెతో పని చేస్తున్న సహ ఉద్యోగులు,కుటుంబ సభ్యులు హాజరైశాలువాలు కప్పి, పూలమాలలతో ముంచెత్తి,స్నేహబంధాలను, సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. స్థానిక దక్షిణపు వీధిలోని జలాపహారేశ్వర స్వామి కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ లక్ష్మీ గణపతి, దుర్గామల్లేశ్వర సహిత శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల దివ్యలీలా విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్టోత్సవంలో ఎమ్మెల్యే బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్, కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు దంపతులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి పూర్ణకుంభంతో అర్చకులు ఘన స్వాగతం పలికారు. వేద ఆశీర్వచనాన్ని అందించారు. అనంతరం విగ్రహాల ప్రతిష్టాను గావించి, హెూమక్రతువులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఇక్కడ ఆలయాన్ని నిర్మించాలనే స్థానికుల ఎన్నోఏళ్ళ కల సాకారమైందన్నారు. గతంలో తన సోదరుడు, మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి ఈ ఆలయ నిర్మాణానికి మొదటి విరాళాన్ని అందించిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన, నా ద్వారా విగ్రహ ప్రతిష్ట జరగడం సంతోషంగా ఉందన్నారు.మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ లక్ష్మీ గణపతి విగ్రహాన్ని తమ సొంత నిధులతో ఇక్కడ ప్రతిష్టించడం సంతోషాన్నిచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, కార్పొరేటర్ నాయుడు పృద్వీ శారద, సోము దంపతులు, బలిజ వెంకట అప్పారావు, సాయి కుమారి దంపతులు, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌హెచ్‌పి,సిహెచ్‌ఓల సమస్యలు పరిష్కరించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** 2017లో నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ నిధుల తో బిఎస్సి నర్సింగ్ కోర్సు పూర్తి చేసి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 400 మంది మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ఎంఎల్‌హెచ్‌పి,సిహెచ్‌ఓలు గా పనిచేస్తూ వారికి రావల్సిన న్యాయమైన డిమాండ్స్ కోసం కలెక్టరేట్ వద్ద గత నాలుగు రోజుల నుంచి ధర్నా నిర్వహిస్తున్నారు. ఎన్‌జిఓ జిల్లా నాయకత్వం మంగళవారం ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్ష,కార్యదర్సులు ని కల్సి మా డిమాండ్స్ కోసం చేస్తున్న ధర్నాకి మద్దతు కోరారు. ఆ సందర్భంగా బుధవారం వారు చేస్తున్న దీక్షా శిబిరాన్ని సందర్శించి ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్,జె ఏ సి పక్షాన జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ కార్యదర్శి నెరుసు రామారావు మద్దతు తెలిపారు.

ఈ ధర్నాని ఉద్దేశించి శ్రీనివాస్ ,కార్యదర్శి రామారావు మాట్లాడుతూ ఎంఎల్‌హెచ్‌పిల సర్వీసు గ్రామాల్లో చాలా విలువైందని, వారికి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చి జీతాలు పెంచాలని కోరారు. గతంలో ఇన్సెంటివ్స్ ఇచ్చేవారని,23 శాతం జీతం ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న వారికి ఇచ్చారు గాని,ఎంఎల్‌హెచ్‌పిలకు ఇవ్వడం లేదని, ముఖ ఆధారిత హాజరుకి ఫీల్డ్‌లో ఉన్న వారికి టూర్ ఆప్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహధ్యక్షుడు నోరి శ్రీనివాస్, ఏలూరు తాలుకా కార్యదర్శి కప్పల సత్యనారాయణ,ఎన్జీవో సంఘ నాయకులు వి.గంగాధర్, కెఎస్ఆర్ మోహన్, హరి నారాయణ.. బైగ్ లేగల వెంకటేష్ ఎంఎల్‌హెచ్‌పి అసోసియేషన్ నాయకులు సురేంద్ర,నరేంద్ర. ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు బేఖాతర్

**- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మద్యం ధరలు ఆకాశనంటాయని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నాణ్యమైన మద్యం అందిస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఇదొకటి. బాబు అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే మద్యం పాలసీని మార్చి టెండర్ లు పిలిచాడు. ఇక్కడ గత ప్రభుత్వంలో ప్రభుత్వమే మద్యం అమ్మేది. ఇది పూర్తిగా అప్పటి వైసీపీ నాయకుల చెప్పుచేతల్లో అన్ని తానై నడిపించేవారు. ఇప్పుడు ఆ పాలసీ పోయి పాటదారులు వచ్చిన అందురు సిండికేట్ గా ఏర్పడి మద్యం దుకాణాలు దక్కించ్చుకున్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలు వారికి అడ్డంకిగా నిలబడి వారు అనుకున్నది లాభం లేకుండా పోయింది అనే బాధ వారిలో ఉంది. ఇదే అదునుగా భావించి గ్రామాల్లో ఒక్కొక్క మద్యం షాప్ కు రెండు మూడు బెల్ట్ షాప్ లు లెక్క కావలసిన వారికీ కేటాయించి, వారి వద్ద నుండి కొంత సొమ్ము డిపాజిట్ చేయించుకుని మద్యం సీసాపై ఇరవై ముప్పై రూపాయిలు ఎక్కువ అమ్ముకునేటట్టు ఒప్పందం చేసుకున్నారు. మద్యం షాప్ యజమానులు అనేది జగమెరిగిన సత్యం. గత కొంతకాలం గా షాప్ లలో కూడా క్వాటార్ కు ఇరవై రూపాయలు ఎక్కువ వసూలు చేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాప్‌లు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు. ఇలా పోలవరంలో ఒకటి, పొడగట్లపల్లిలో రెండు, ఈతకోటలో రెండు, దేవరపల్లిలో ఒకటి, గోపాలపురం లో రెండు చోట్ల, ఇలా గ్రామాల్లో విచ్చల విడిగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. బెల్ట్ షాప్‌లు బహిరంగంగానే కొనసాగిస్తున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం కొసమెరుపు. రావులపాలెం వంటి పట్టణాల్లో హెూటల్స్, రెస్టారంట్‌లలో బహిరం గంగానే అమ్మకాలు సాగిస్తున్నారు అనడంలో సందేహం లేదు. బ్రాందీ షాప్‌ల వద్దే బార్‌లు తెరిచారు. సాధారణంగా పర్మిట్ రూమ్‌లు కొరకు ప్రభుత్వానికి ఫీజు చెల్లించి అనుమతి పొందాలి కానీ రావులపాలెం మండలంలో ప్రతి దుకాణం వద్ద సిట్టింగ్ ఏర్పాటు చేయడం విశేషం. నాణ్యమైన మద్యం క్వాటర్ వందకే అందిస్తాం, బ్రాండెడ్ మద్యం తక్కువ ధరలకే అందిస్తాము అని చెప్పిన ప్రభుత్వం నేడు వాటితో పాటు విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం అమ్మకాలు పై కూడా ప్రజలు గుర్రుగా ఉండడం విశేషం. గత వైసీపీ ప్రభుత్వం ఇదే మద్యం, ఇసుక మట్టి విధానాలలో పూర్తిగా విఫలమయ్యి, ప్రజలను పట్టించుకోకుండా నాయకులు జేబులు నింపుకునే పనిలో ఉండి, ఎన్ని పథకాలు ఇచ్చినప్పటికీ ఈ దందాలను సహించలేక ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుని టీడీపీ ప్రభుత్వానికి పట్టం కడితే నేడు వీరు కూడా అదే పంథాలో కొనసాగడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అలసత్వం వహించకుండా గ్రామాల్లో బెల్ట్ షాప్‌లను ఏరివేసే విధంగా చర్యలు చేపట్టాల్సి వుంది. ఇప్పటికే కొన్ని చోట్ల మెరుపు దాడి చేసినా, వారు ఆ స్థలంలోనే మరల బెల్ట్ షాప్‌లు నిర్వహిస్తున్నారంటేఅధికారులను లక్ష్యపెట్టడం లేదన్నది అర్ధమవుతుంది. ఆ బెల్ట్ షాప్‌కు మద్యం సీసాలు అందించిన షాప్‌పై మొదటిగా ఫైన్ విధించాలి, తదుపరి లైసెన్స్ రద్దు చేయాలనే నిబంధనలు కఠినంగా అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ ప్రకటించాలి

**- ఐటీడీఏ వద్ద ఆదివాసీ యువత నిరసన**
**- ఉద్రిక్తంగా మారిన నిరుద్యోగుల ఆందోళన**
**- పోలీసులకు ఉద్యమకారులకు మధ్య తోపులాట**



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఆదివాసీ నిరుద్యోగుల కోసం స్పెషల్ డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు.రంపచోడవరం ప్రధాన రహదారిలో తొలుత నిరసన ప్రదర్శన చేసిన గిరిజన నిరుద్యోగులు ఆతర్వాత రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయానికి చేరుకొని పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు.అయితే ఆందోళన కారులను ఐటీడీఏ కార్యాలయం లోపలకు రాకుండాగేట్లు వేసి పోలీసులు అడ్డగించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.కొద్ది సేపు ఐటీడీఏ పీవో స్పందించకపోవడంతో ఐటీడీఏలోకి దూసుకుపో యేందుకు గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు,ఆదివాసీ నిరుద్యోగులు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు.దీంతో ఆందోళనకారులు గేటు వద్దే బైఠాయించి సుమారు మూడుగంటలసేపు ఆందోళన కొనసాగించారు. ఆతర్వాత రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ ఐటిడిఏ కార్యాలయానికి చేరుకొని ఐటీడీఏ పీవోతో మాట్లాడి ఐటిడిఏ గేటు వద్ద ఆందోళన చేస్తున్న ఆదివాసి సంఘాల ప్రతినిధులతో మాట్లాడించడం జరిగింది.ఈసందర్భంగా ఐటీడీఏపివోకట్టా సింహాచలం మాట్లాడుతూ ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకు వెళ్తామని ప్రకటించారు. ఆతర్వాత ఆదివాసీ నిరుద్యోగులు ఆందోళన విరమించారు. గిరిజన స్పెషల్ డిఎస్సికి ఆర్డినెన్స్ తీసుకురావాలనివారు ఐటిడిఏ పిఓకు వినతిపత్రం అందజేశారు.జీవో 3పునరుద్ధరణ చేయాలని,గిరిజన ప్రాంతంలో ఉద్యోగాలు నూరు శాతం గిరిజన యువతకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఏజెన్సీ ప్రాంతంలో టీచర్ పోస్టులు మెగా డీఎస్సీ నుండి మినహాయించి ప్రత్యేక డిఎస్సీ నిర్వహించి,ఆదివాసీ యువతకు న్యాయం చేయాలని గిరిజన నాయకులు డిమాండ్ చేశారు. రంపచోడవరం సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# క్రెటా కార్ అడిగిన పోలీసు అధికారి ఎవరు?

**- నియోజకవర్గంలో విస్తృత స్థాయి చర్చ**
**- సెటిల్మెంట్లకు నిలయాలుగా పోలీస్ స్టేషన్‌లు?**

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** సెటిల్మెంట్లకు నిలయాలుగా పోలీస్ స్టేషన్లు విలయ తాండవం చేస్తున్నాయని ప్రజల్లో విస్తృతమైన చర్చ జరుగుతుంది. దానికి బలం చేకూరుస్తూ సాక్షాత్తు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సోమవారం ప్రెస్మీట్లో మాట్లాడుతూ గతంలో కొత్తపేటలో జరిగిన ఒక ప్రైవేట్ బ్యాంకర్ 15 కోట్లకు శతగోపం పెట్టిన సంగతి విధేయతమే అయినప్పటికీ, అందులో ఇప్పుడున్న అధికార పార్టీ నాయకులు 40 లక్షల పైగా తీసుకుని మాఫీ చేశారని అలాగే అందుకు సంబంధించి నియోజకవర్గానికి సంబంధించిన పోలీస్ అధికారి ఒకరు క్రెటా కారు గిఫ్ట్‌గా ఇమ్మన్నారని తీవ్ర ఆరోపణలు చేశారు చిర్ల. ఇప్పుడు ఈ ఆరోపణ నియోజకవర్గ ప్రజల్లో విస్తృత చర్చికి దారి తీసింది. అసలు పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కాలంటేనే ప్రజలు బెంబేలు ఎత్తుతున్నారు. పోలీస్ స్టేషన్కు వెళ్తే తమ జేబులు గుల్ల చేసుకోవాల్సి వస్తుందని, కనీసం మర్యాద లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. దానికి అనుగుణంగానే గతంలో ఏ చిన్న నేరం జరిగిన ప్రజలకు తెలియ చెప్పేవారు పోలీస్ అధికారులు, కానీ నేటి దినాల్లో అనేక ఘోరమైన నేరాలు జరిగినప్పటికీ ఏ ఒక్కటి కూడా ప్రజలకు చెప్పేందుకు వారు నిరాకరిస్తూ దాని వెనుక పోలీసులు సొమ్ము చేసుకుంటున్నారు అనేది బహిరంగ చర్చగా మిగిలిపోతుంది. అయితే చిర్ల జగ్గిరెడ్డి చేసిన క్రెటా కార్ గిఫ్ట్ అడిగారు అనే ఆరోపణ పెద్ద దుమారాన్ని లేపుతుంది. ప్రజలకు న్యాయం చేయవలసిన పోలీసులే ప్రజల సొమ్ముతో పరారైన వ్యక్తికి కొమ్ముకాస్తూ వారు స్వలాబ్ధి పొందుతూ ప్రజల్ని ముంచేయడం కాదా అనేది మంచి విస్తృతంగా జరుగుతున్న తీవ్ర చర్చనీయాంశంగా మారింది. క్రెటా కార్ గిఫ్ట్ అడిగిన పోలీస్ అధికారి ఎవరు అనేదానిపై సోషల్ మీడియాలో జరుగుతుండడం విశేషం.

## కేంద్ర లా & జస్టిస్ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌ను కలిసిన ఎంపీ సానా సతీష్ బాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కేంద్ర చట్ట మరియు న్యాయ శాఖ (లా & జస్టిస్) మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌ను బుధవారం ఢిల్లీలో కలిసిన ఎంపీ సానా సతీష్ బాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చట్ట మరియు న్యాయ వ్యవస్థకు సంబంధించి అనేకకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై చర్చించారు. ముఖ్యంగా కర్నూలులో శాశ్వత హైకోర్టు బెంచ్ ఏర్పాటు, న్యాయస్థానాల మౌలిక సదుపాయాల బలోపేతం, ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల సంఖ్య పెంపు, న్యాయమూర్తుల ఖాళీల భర్తీ, విపత్తు ప్రాంతాలు మరియు గిరిజన ప్రాంతాల్లో నాయస్థానాలు నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు.అదేవిధంగా, రాష్ట్ర పోలీస్ శాఖ మరియు న్యాయ వ్యవస్థ మధ్య సమన్వయం, కేసుల పరిష్కారంలో ఉండే ఆలస్యాలు, కోర్టుల ఆధునికీకరణ అవసరం వంటి అంశాలను కూడా మంత్రి దృష్టికి సానా సతీష్ బాబు తీసుకువచ్చారు.

## బాల్య వివాహాల నిర్మూలనపై మతాధికారులతో ప్రతిజ్ఞ కార్యక్రమం




కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్, సామర్లకోట రూరల్, పెదపూడి మండలం,యు. కొత్తపల్లి మండలం, తాళ్ళరేవు మండలాలలో అక్షయ తృతీయ సందర్భంగా చైల్డ్ రైట్స్ అడ్వకేషి ఫౌండేషన్ క్రాప్ వారు ది.30.4.2025 న గ్రామంలోని ఫెయిత్ లీడర్స్ తో బాల్య వివాహ నిరోధంపై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కుమారి విజయ కుమారి కాకినాడ వారి ఆధ్వర్యంలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ బి .కుమారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. మండల స్థాయిలో సిడిపిఓ వారు ఈ కార్యక్రమంలో గుడి పూజారులు, చర్చి ఫాదర్స్, మాతాధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, క్రాఫ్ సి ఎస్ డబ్ల్యూ తదితరులు పాల్గొనడం జరిగినది.

## వైసిపి జిల్లా అధికార ప్రతినిధిగా పెదపాటి రాజేష్



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల పిఠాపురం 16వ వార్డు కౌన్సిలర్, న్యాయవాది పెదపాటి రాజేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... తనను నియమించడం చాలా ఆనందంగా ఉందని, వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులతో నాయకులతో, కార్యకర్తలతో అనుసంధానం చేసుకుంటూ... ముందుకు సాగుతానని తెలిపారు. నన్ను నమ్మి ఈ పదవి ఇచ్చిన పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి, వైస్సార్సీపీ పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ వంగా గీత విశ్వనాథ్ మరియు పురపాలక సంఘ చైర్మన్ గండేపల్లి సూర్యావతి రామారావు, వైయస్సార్సీపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

# నేడు ఎన్.టి.ఆర్. భరోసా ఫించన్లు పంపిణీ చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా ఫించను కింద జిల్లాలో మే నెలలో 2,59,685 మంది ఫించన్ దారులకు 112.98కోట్ల రూపాయిలు పంపిణీ ని సమర్ధవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో మే నెల ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశంల ప్రకారం మే 1వ తేదీ ఉదయం 7 గంటలకు పింఛన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. మే 1వ తేదీ ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి మే 2వతేదీన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మే 1వ తేది న 100 శాతం ఫించన్లు పంపిణీ చేయాలి అని దానికి అనుగునంగా అధికారులు అందరూ పనిచేయాలన్నారు. జిల్లాలో మే 1వ తేదిన ఉదయం 7 గంటల నుండి ఫించన్లు ఇస్తున్న విషయాన్ని ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలన్నారు. అలాగే ఫించన్ పంపిణీ సిబ్బంది 5,292 మంది తప్పకుండా మే 1వ తేదీ ఉదయం 7 గంటలకు పంపిణీ ప్రారంభించాలని ఫించన్ పంపిణీలో ఎక్కడైనా ఏ ఒక్క పొర పాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కోరారు. అలాగే ఫించన్ దారులకు ఫించన్ తప్పకుండా ఇంటి వద్దనే ఇవ్వవలెను ఎట్టి పరిస్తితులలో 300 మీటర్స్‌లోపు పంపిణీ చేయాల న్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.విజయరాజు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ కె.భీమేశ్వరరావు, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి. నీలాద్రి, జిల్లా పంచాయతి అధికారి కె. అనురాధ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా పాలీసెట్ ప్రవేశ పరీక్షలు : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం విష్ణు కాలేజీ బి.సీతా పాలిటెక్నిక్ కాలేజీ నందు ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు పరీక్షలు రాయడాన్ని స్వయంగా పరిశీలించారు. విష్ణు కాలేజీ సెంటర్ కు ఎంతమందిని కేటాయించారు, ఎంతమంది హాజరయ్యారు తదితర వివరాలను చీఫ్ కోఆర్డినేటర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పోలీసెట్ -2025 ప్రవేశ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటులను చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 18 సెంటర్లలో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయడం జరిగిందని,వీటిలో భీమవరంలో 4,తాడేపల్లి గూడెంలో 2, తణుకులో 8, నరసాపురంలో 4 పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. జిల్లాలో 4,354 మంది విద్యార్థులు, 2,917 మంది విద్యార్థినులు మొత్తం 7,254 మంది పోలీసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 6,489 మంది పరీక్షలకు హాజరయ్యారని, 782 మంది పరీక్షలకు గైర్హాజర్ అయినట్లు తెలిపారు. బుధవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ఆయా సెంటర్లో పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో చీఫ్ కోఆర్డినేటర్ సిహెచ్ నల్లపు రాజు, సహాయ కోఆర్డినేటర్ రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## మాలలు ఆర్థిక,రాజకీయ, విద్య రంగాలలో ముందుండాలి



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** మాలలు ఆర్థిక,రాజకీయ,విద్య రంగాలలో ముందుండాలని మాల మహాసేన రాష్ట్ర అధ్యక్షులు ఏరికపాటి విజయకుమార్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. మాలలు ఐక్యం ఉంది హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్ని రంగాలలో ముందుకు రావడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాల మహాసేన ఏలూరు జిల్లా కార్యదర్శిగా మిండ రవికుమార్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాలసేన రాష్ట్ర మహిళా వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టు స్వర్ణకుమారి,, మీడియా కో ఆర్డినేటర్ పిట్టా రాహుల్, జిల్లా మాల మహా సేన పల్లి విజయ్,ఉపాధ్యక్షులు రమేష్, జిల్లా కార్యదర్శి గంటా పండు,గోపాలపురం నియోజకవర్గ అధ్యక్షులు మానుకొండ రాజశేఖర్ తదితర్ల పాల్గొన్నారు.

# 1.84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు





**- ధాన్యం సేకరణ 2.20 లక్షల మెట్రిక్ టన్నులకు పెంపు : జేసి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రైతుల నుంచి ఇంతవరకు 1.84 లక్షల మెట్రిక్ టన్నుల రభీ ధాన్యం కొనుగోలు చేసినట్లు జిల్లాజాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో రభీ ధాన్యం కొనుగోలు, సిఎంఆర్ రైస్ ఫైరైస్ మిల్లుల యాజమాన్యాలతో, పౌర సరఫరాల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రబీ 2024-25 రైతుల నుండి ధాన్యం సేకరణలోభాగంగా తొలుత 1.50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని నిర్ధేశించారని, అయితే జిల్లా యంత్రాంగం వారి సూచనల మేరకు ధాన్యం దిగుబడి ఎక్కువ వున్నందున జిల్లా టార్గెట్ ని 2.00 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం జరిగిందన్నారు. తదుపరి జిల్లా వ్యవసాయ అధికారి,ఏలూరు వారి నివేదిక ప్రకారం ధాన్యం దిగుబడి ఎక్కువ వున్నందున జిల్లా యంత్రాంగం మరో 20 వేల మెట్రిక్ టన్నులకు అధనపు లక్ష్యాన్ని కేటాయించడం జరిగిందన్నారు. దీంతో ఏలూరు జిల్లా లక్ష్యం 2 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 2.20 లక్షల మెట్రిక్ టన్నులుగా నిర్ణయించడం జరిగిందన్నారు.

ప్రస్తుతం జిల్లాలోని ఓపెన్ మార్కెట్ నందు 677.400 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారన్నారు. ఓపెన్ మార్కెట్లో ధాన్యం కొనుగోలును పెంచాలని జాయింట్ కలెక్టర్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో వున్న అన్నీ రైతు సేవాకేంద్రాల ద్వారా 44,53,250 గోనె సంచులను రైతులకు సరఫరా చేసి జిల్లాలో 1.84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల మేనేజరు పిఎస్ఆర్ మూర్తి,డిఎస్ఓ ప్రతాప్ రెడ్డి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకిదేవి, పలువురు రైస్ మిల్లుల అసోషియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో మోటారు సైకిలిస్టు మృతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా నూజివీడు మండలం బత్తుల వారి గూడెం శివారు వద్ద ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి ఢీకొట్టిన ఘటనలో యువకుడు మృతి చెందాడు. బొలెరో వాహనం ఢీ కొన్న ప్రమాదంలో పెదపాడు మండలం పాత ముప్పారు గ్రామానికి చెందిన గుంజల ఏసుబాబుకు తీవ్ర గాయాలై రక్తపు మడుగులో పడి ఉన్నాడు. స్థానికులు గుర్తించి నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తీవ్ర గాయాలు కావడంతో ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో 108అంబులెన్స్‌లో ఏసుబాబును ఎక్కించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## సింహాచలం ఆలయ ఘటన పట్ల ఎంపీ మహేష్ దిగ్భ్రాంతి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** విశాఖ జిల్లా సింహాచలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో చందనోత్సవం వేడుకల సందర్భ ంగా భక్తులు మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. భారీ వర్షాల కారణంగా రూ.300 టికెట్ క్యూ లైన్ పై గోడ కూలి భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం: ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌భగవంతుని దర్శనానికి వచ్చిన భక్తులు ప్రాణాలు కోల్పోవడం కలచివేసింది : ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు.

## కార్మిక కర్షకులకు 139వ మేడే శుభాకాంక్షలు

**- కార్మిక సంఘాల నేత, ఆర్టీసీ జోనల్ చైర్మన్ అప్పల నాయుడు**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని కార్మికులు, కర్షకులు, శ్రామికులు తమ శ్రమను ధారపోస్తూ దేశ, రాష్ట్రాభివృద్ధిలో భాగ స్వాములుగా పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని కార్మిక సంఘాల నాయకులు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానమని అన్నారు. తిరిగి కార్మికుల,పేదల జీవితాల్లో వెలుగు నింపుతుందన్నారు. ఈ సందర్భంగా 139 వ మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక, కర్షక లోకానికి రెడ్డి అప్పల నాయుడు మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కార్మికులు సంక్షేమంతో వర్ధిల్లినప్పుడే సమాజ ప్రగతిసాధ్యమవుతుందన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఉచిత ఇసుక విధానాన్నిఅమల్లోకి తీసుకువచ్చి కార్మికులకి అండగా నిలబడిందన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం కార్మిక లోకానికి అండగా ఉంటుందని,కార్మికులకు,కార్మికులకు 139వ మేడే శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.